
గ్రూప్-2 పరీక్ష రేపు

కలెక్టరేట్: జిల్లాలో ఆదివారం గ్రూప్-2 పరీక్ష నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ తెలిపారు. పరీక్ష నిర్వహణపై శుక్రవారం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షించారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే పరీక్షకు 24,500 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. మొత్తం 82 కేంద్రాలను ఏర్పాటు చేసి లైజన్ అధికారి, చీఫ్ సూపరింటెండెంట్, రూట్ అధికారులను నియమించినట్లు చెప్పారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏఎస్పీ ప్రేమ్ కాజల్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలవద్ద బందోబస్తు ఏర్పాట్లను వివరించారు.





సభాస్థలి ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి, తదితరులు

లక్ష మందికి పైగానే..!

- 'రా కదలిరా' సభకు జనం రాకపై అంచనా
- 26న మధ్యాహ్నం రానున్న చంద్రబాబు
- 10 వేల ద్విచక్ర వాహనాలతో ర్యాలీ
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం(ఆంధ్రజ్యోతి)/టెక్కలి/అరసవల్లి, ఫిబ్రవరి 23: శ్రీకాకుళం నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఈనెల 26న మధ్యాహ్నం 3 గంటలకు జరగనున్న టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సభను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. 'రా కదలిరా' సభకు సంబంధించిన ఏర్పాట్లపై శుక్రవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. సభకు లక్ష మందికిపైగా జనం తరలివస్తారని, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ మేరకు సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవితో సభా ప్రాంగణానికి భూమి పూజ చేసి ఏర్పాట్లు ప్రారంభించారు. కార్యక్రమంలో మా జీ మంత్రులు కోండ్రు మురళీ, బండారు సత్యనారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూ న రవికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

10 వేల ద్విచక్ర వాహనాలతో ర్యాలీ..

నిమ్మాడలో శుక్రవారం సాయంత్రం టీడీపీ కార్యకర్తలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో అచ్చెన్న మాట్లాడారు. 'చంద్రబాబు ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. ఏ నేరమూ చేయని ఆయనపై అధికార పార్టీ తప్పుడు కేసులు పెట్టి జైలులో పెట్టించింది. నిజాయితీగా బయటకు వచ్చిన ఆయన మొదటిసారి జిల్లాకు వస్తున్నారు. ఆయనకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలకాలి. రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విధంగా పదివేల ద్విచక్ర వాహనాలతో కోటబొమ్మాళి నుంచి శ్రీకాకుళం ర్యాలీగా వెళ్దాం. ఈ ర్యాలీకి నేనే స్వయంగా నాయకత్వం వహిస్తా. ఏ గ్రామం వెళ్లినా ప్రజల నుంచి స్పందన పెద్దఎత్తున కనిపిస్తుంది. వందల సంఖ్యలో వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరుతున్నాయి. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి భారీ మెజార్టీ లభించడం ఖాయం'. అని తెలిపారు. కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, బగాది శేషగిరి, పినకాన అజయ్‌కుమార్, జీరు భీమారావు పాల్గొన్నారు.

ఎర్రన్న ఆశయాలను నెరవేరుద్దాం

- వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపే ఆయనకు ఘన నివాళి
- జయంతి వేడుకల్లో అచ్చెన్నాయుడు

టెక్కలి, ఫిబ్రవరి 23: జిల్లాపై దివంగత నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు చెరగని ముద్ర వేశారని, ఆయన ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం ఎర్రన్నాయుడు 67వ జయంతి సందర్భంగా నిమ్మాడలోని ఆయన ఘాట్ వద్ద అచ్చెన్నతో పాటు ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, కుటుంబ సభ్యులు, టీడీపీ ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేణులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అచ్చె న్నాయుడు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపే ఎర్రన్నాయుడుకు ఘనమైన నివాళి అని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎర్రన్న దిట్ట అని గుర్తు చేశారు. నిమ్మాడ నుంచి ఐక్యరాజ్యసమితి వరకు తన గళం వినిపించారని, ఏ పద విలో ఉన్నా ఆ పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రన్నాయుడు భార్య విజయలక్ష్మి, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, మాజీ మంత్రి గౌతు శివాజీ, మాజీ ఎమ్మెల్యేలు కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి, కలమట వెంకటరమణ, జడ్పీ మాజీ ఛైర్మన్లు చౌదరి ధనలక్ష్మి, బగ్గు లక్ష్మణరావు, నాయకులు కింజరాపు హరిప్రసాద్, కలిశెట్టి అప్పలనాయుడు, గొండు శంకర్, చౌదరి బాబ్జీ, బోయిన గోవిందరాజులు, డాక్టర్ బగ్గు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



నిమ్మాడలో ఎర్రన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడు, తదితరులు

అటు అధ్యక్షా.. ఇటు అమాత్యా..

- అయినా.. నియోజకవర్గాల్లో కానరాని అభివృద్ధి
- ఐదేళ్లుగా కీలక పనులపై నిర్లక్ష్యం
- పూర్తికాని శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డు
- కొనసాగు..తున్న సమగ్ర కలెక్టరేట్ నిర్మాణం
- ఎన్నికల ముందు కేఆర్ స్టేడియం పనుల్లో కదలిక



నిలిచిన ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవనం పనులు

ఒకరు శాసనసభాపతి.. మరొకరు మంత్రి.. అయినా వారు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో అభివృద్ధి కానరావడం లేదు. ఈ రెండు నియోజకవర్గాల్లో అభివృద్ధిని పరుగులెత్తాల్సిందిపోయి కీలక పనులపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫలితంగా ఐదేళ్లుగా ఎటుచూసినా అసంపూర్తి పనులే దర్శనమిస్తోన్నాయి. ముఖ్యంగా జిల్లాలోనే అత్యంత కీలకమైన ఆమదాలవలస-శ్రీకాకుళం రహదారి, సమగ్ర కలెక్టరేట్, కేఆర్ స్టేడియం నిర్మాణాలను గాలికి వదిలేశారు. ఐదేళ్లవుతున్నా అతీగతీ లేదు. ఎన్నికల వేళ కేఆర్ స్టేడియం పనుల్లో కొద్దిగా కదలిక వచ్చింది.

(శ్రీకాకుళం-ఆంధ్రజ్యోతి)

ఆమదాలవలస నియోజకవర్గానికి స్పీకర్ తమ్మినేని సీతారాం, శ్రీకాకుళం నియోజకవర్గానికి రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ రెండు నియోజకవర్గాల పరిధిలోని శ్రీకాకుళం-ఆమదాలవలస రహదారి పనులు గత ఆరు నెలలుగా నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు, స్థానికులు నరకం చూస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 10 కిలోమీటర్ల పైబడి నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి గాను రూ.37 కోట్లు మంజూరయ్యాయి. పనులు ప్రారంభమయ్యాక వైసీపీ ప్రభుత్వం కొలువుదీరింది. దీంతో రీటెండరింగ్‌తో పనులు మరింత ఆలస్యమయ్యాయి. 80 అడుగుల మేర రోడ్డు విస్తీర్ణం జరగాల్సి ఉండగా స్థానికుల అభ్యంతరాలతో శ్రీకాకుళం నగరంలో 70 అడుగులకు కుదించారు. ప్రభుత్వం రూ.40కోట్ల మంజూరు చేయగా 2021 డిసెంబరులో పనులు ప్రారంభించారు. రెండేళ్లలో ఇవి పూర్తికావాల్సి ఉంది. అయితే నిధులు సరిపడవని ప్రజాప్రతినిధులు కోరడంతో అదనంగా రూ.18 కోట్లను ముఖ్యమంత్రి కేటాయించారు. కానీ పనులు ఇప్పటికీ అసంపూర్తిగానే ఉన్నాయి. ప్రతిరోజూ ఈ రోడ్డుపై ప్రమాదాలు సంభవించి ఎందరో ప్రాణాలు కోల్పోతుండగా, మరికొందరు క్షతగాత్రులుగా మారుతున్నారు. ఆమదాలవలసలో ఉన్న రైల్వేస్టేషన్ (శ్రీకాకుళం రోడ్)కు నిత్యం వేల సంఖ్యలో ప్రయాణికులు శ్రీకాకుళం మీదుగా వెళ్తుంటారు. అలాగే, ఈ మార్గంలో ఆర్టీసీ కాంప్లెక్స్, రిమ్స్‌తో పాటు పలు ప్రైవేట్ ఆస్పత్రులు, పాఠశాలలు, కాలేజీలు ఉన్నాయి. దీంతో నిత్యం రద్దీగా ఉంటుంది. వీళ్లందరూ నరకం చూస్తున్నారు. రోడ్డు పూర్తిచేసేందుకు ఇంకెన్నాళ్లు సమయం కావాలి అంటూ ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తున్నారు.



శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డు దుస్థితి

ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్..

అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, వాటి జిల్లా శాఖ కార్యాల యాలు, అనుబంధ విభాగాలు అన్ని ఒకే చోట ఉండేందుకుగాను సమగ్ర కలెక్టరేట్ నిర్మాణానికి 2017లో శ్రీకారం చుట్టారు. ఇందుకోసం ప్రస్తుత కలెక్టరేట్ కార్యాలయానికి సమీపంలోనే ఇంటి గ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణం చేపట్టారు. బీఎల్‌డీజీఎస్ స్కీమ్ నుంచి రూ.116 కోట్లను కేటాయించారు. 2017 ఫిబ్రవరి 6న పనులు ప్రారంభమయ్యాయి. 2019 ఫిబ్ర వరి 5 నాటికి పనులు పూర్తికావాల్సిఉంది. కానీ ఇప్ప టికీ పూర్తికాలేదు. అదనంగా నిధులు కావాలని మంత్రి ధర్మాన కోరడంతో మంజూరు చేస్తున్నట్లు సీఎం కూడా ఏడాదిన్నర క్రితం ప్రకటించారు. అయినా పనుల్లో వేగ వంతం లేదు. ఐదేళ్లుగా జరుగుతూనే ఉన్నాయి. బిల్లులు సకాలంలో చెల్లించక పోవడం, పాత రేట్లను మార్పు చేయకపోవడం, సిమెంట్, ఐరెన్, ఇసుక, చిప్స్ ధరలు, లేబర్ చార్జీలు పెరిగిపోవ డంతో కాంట్రాక్టరు పనుల చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాడు. ఈ పనులను మంత్రులెవరూ క్షేత్ర స్థాయిలో పరిశీలించిన దాఖలాలు లేవు. కేవలం కాగితాలపైనే సమీక్షలు చేస్తున్నారు. దీంతో ఈ భవనం ఎప్పటికి పూర్తవు తుందో తెలియని పరిస్థితి నెలకొంది.



కేఆర్ స్టేడియంలో ట్రాక్‌లు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

కోడి రామ్మూర్తి స్టేడియం..

శ్రీకాకుళం నగరంలోని కోడి రామ్మూర్తి (కేఆర్) స్టేడియం పనులు వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత పెద్దగా జరగ లేదు. గత ప్రభుత్వం స్టేడియాన్ని కూల్చివేసిందని, పనులు అసంపూర్తిగా వదిలే సిందని, తాము పూర్తి చేస్తున్నామని, అదనంగా నిధులు కావాలంటూ సీఎంను మంత్రి ధర్మాన ఓ కార్యక్రమంలో కోరారు. దీంతో అదనంగా రూ.10 కో ట్లు మంజూరు చేస్తున్నట్లు జీవో విడుదలైంది. దీంతో కొందరు వైసీపీ నేతలు అత్యుత్సాహం ప్రదర్శించి సీఎం చిత్రపటానికి పాలాభిషేకాలు సైతం నిర్వహించేశారు. ఆ తర్వాత నిధులు మంజూరు కాకపోవడంతో పనులు ముందుకు కదల్లేదు. ఇప్పుడు ఎన్నికలు ముందుండడంతో దాదాపు 57 నెలలు తరువాత పనులు చేపడుతున్నారు. వారం రోజుల నుంచి స్టేడియంలో గ్రావెల్, చిప్స్ వేసి చదును చేసి ట్రాక్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఆదరాబాదరాగా పనులు నిర్వహిస్తుండడంపై నగర ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు పెండింగ్ పనులపై దృష్టిసారించాలని కోరుతున్నారు.

శంకుస్థాపనలే.. పనుల్లేవు

మెళియాపుట్టి: పాతపట్నం నియోజకవర్గంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని, ఉద్దానం జలా లను ఇక్కడకు తీసుకొస్తామని ముఖ్యమంతి జగన్మోహన్‌రెడ్డి 2022 జూన్ 27న ప్రకటించారు. ఈ పనుల కోసం రూ.265 కోట్లు మంజూరు చేస్తామని కూడా చెప్పారు. అయితే, రెండేళ్లవుతున్నా ఇంతవరకూ పనులకు అతీగతి లేదు. అయితే, త్వరలో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉండడంతో ఈ నెల 19న కాగువాడ గ్రామం వద్ద ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి హడావుడిగా పనులకు శంకుస్థాపన చేశారు. కానీ, పనులు మాత్రం జరిగే పరిస్థితులు కనిపించడం లేదు. కేంద్ర ప్రభుత్వం జలజీవన్ పథకం కింద ఇంటింటికీ కొళాయి కనెక్షన్లు ఇస్తుంది. ఈ నిధులు కేంద్రానివే అయినా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు వైసీపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. పాతపట్నం నియోజకవర్గంలో 448 గ్రామాలకు 0.289 టీఎంసీల నీటిని అందించడానికి ప్రతిపాదనలు చేశారు. 2021 జనాభా లెక్కల ప్రకారం 2.94 లక్షలు మందికి నీరు అందిస్తామని అధికారులు చెబుతున్నారు. ఇటీవల పాతపట్నం మండలంలోని తెంబూరు రహదారి పనులకు వైసీపీ నేతలు భూమి పూజ చేశారు. ఐదేళ్ల తరువాత పనులు గుర్తుచ్చాయా అంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఎల్ఎన్‌పేట మండలం తురకపేట-దబ్బపేట గ్రామాల మధ్య ఉన్న కడవల గెడ్డపై వంతెన నిర్మాణానికి రెండేళ్ల క్రితం శంకుస్థాపన చేశారు. నేటికీ పనులు ప్రారంభం కాలేదు. హిరమండలంలోని జిల్లేడుపేట గ్రామానికి వెళ్లేందుకు మహేంద్రతనయ నదిపై వంతెనను నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ పనులను విస్మరిస్తోంది.



కాగువాడ వద్ద తాగునీటి పైపులు వదిలేసిన దృశ్యం

రిమ్స్ ఉద్యోగిపై యువకుడి దాడి

- అడ్డుకున్న ఆర్ఎంవో, మహిళా ఉద్యోగులను దుర్భాషలాడిన వైనం
- ఆందోళనకు దిగిన రిమ్స్ సిబ్బంది



రిమ్స్ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేస్తున్న ఎంఎన్‌వోలు, ఎఫ్ఎన్‌వోలు

శ్రీకాకుళం క్రైం, ఫిబ్రవరి 23: చికిత్స అందించడంలో ఆలస్యమైందన్న కోపంతో ఓ యువకుడు శ్రీకాకుళం రిమ్స్ ఉద్యోగిపై దాడికి పాల్పడ్డాడు. దీన్ని అడ్డుకున్న ఆర్ఎంవో, మహిళా ఉద్యోగులను సైతం దుర్భాషలాడాడు. దీంతో రిమ్స్ సిబ్బంది విధులను బహిష్కరించి శుక్రవారం ఆందోళనకు దిగారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి(రిమ్స్)లోని అత్యవసర విభాగంలో అవుట్‌సోర్సింగ్ విధానంలో ఎంఎన్‌వోగా తురకాల రాజు 2009 నుంచి పని చేస్తున్నాడు. గురువారం రాత్రి ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తుండగా 11.30గంటల సమయంలో రెల్లివీధికి చెందిన జలగడుగుల రాకేష్ అనే యువకుడు తన కాలి గాయానికి చికిత్స చేయించుకునేందుకు మరో ముగ్గురితో కలిసి రిమ్స్‌కు వచ్చాడు. అదే సమయంలో మరో రోగికి రాజు చికిత్స అందిస్తుండడంతో రెండు నిమిషాలు ఆగమని రాకేష్‌కు చెప్పాడు. దీంతో మద్యం మత్తులో ఉన్న రాకేష్ డబ్బులు ఇస్తే గానీ పని చేయవా అంటూ దుర్భాషలాడాడు. అంతటితో ఆగకుండా అక్కడే ఉన్న రిమ్స్ ఆర్ఎంవో భాను ప్రకాష్‌తో పాటు మహిళా నర్సులను పురుష పదజాలాలతో దూషించాడు. దీంతో ఆర్ఎంవో కలుగజేసుకొని తాగి ఆస్పత్రిలో అల్లరి చేయొద్దని రాకేష్‌ను వారించాడు. దీంతో అయన సమక్షంలోనే ఎంఎన్‌వో రాజును చేతులతో చితకబాదాడు. అతని స్నేహితుల సాయంతో సెల్ ఫోన్‌లో వీడియోలు తీస్తూ ఆస్పత్రి సిబ్బందిని తిట్టడం మొదలు పెట్టాడు. దీంతో ఆర్ఎంవో అవుట్ పోస్టు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారిని సైతం లెక్క చేయకుండా రాకేష్ రెచ్చిపోయాడు. వెంటనే ఆర్ఎంవో టూటౌన్ పోలీసులకు సమాచారం అందించారు. సీఐ జి.ఉమామహేశ్వరరావు కానిస్టేబుళ్లను ఆస్పత్రికి పంపించారు. అప్పటికే రాకేష్ వీరంగం సృష్టించడంతో వారు సైతం ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. చివరకు ఆస్పత్రి సెక్యూరిటీ గార్డులు, పోలీసుల సాయంతో అక్కడి నుంచి రాకేష్‌ను పంపించేశారు.



దాడికి పాల్పడిన రాకేష్

ఉద్యోగులకు భద్రత కల్పించాలి

తమకు భద్రత కల్పించాలంటూ శుక్రవారం ఎంఎన్‌వోలు, ఎఫ్ఎన్‌ఓలు విధులను బహిష్కరించి ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. రాజుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు వచ్చినప్పటికీ న్యాయం జరగలేదని, తమ పరిస్థితి కూడా ఇంతేనా అంటూ తోటి ఉద్యోగులు ఆర్ఎంవో సుభాషినితో పాటు రిమ్స్ సూపరింటెండెంట్ డా. ఎ.స్వామినాయుడును ప్రశ్నించారు. రిమ్స్‌లో 958 బెడ్లు ఉండగా కేవలం 28 మంది మాత్రమే ఎంఎన్‌వోల ఉన్నారని తెలిపారు. దీనివల్ల తమపై పని ఒత్తిడి పెరుగుతుందన్నారు. ఇదిచాలదన్నట్లు రోగులు దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఎంఎన్‌వో పోస్టులను భర్తీ చేయాలని కోరారు. సూపరింటెండెంట్ సూచనల మేరకు ఆర్ఎంవో భానుప్రకాష్‌తో పాటు బాధితుడు రాజు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ ఉమామహేశ్వర రావు కేసు నమోదు చేసి నాయ్యం చేస్తామని తెలిపారు.



పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం



ధ్వంసమైన కోళ్లఫారం షెడ్లు

- ఎక్స్‌కవేటర్‌తో కోళ్లఫారం ధ్వంసం
- రూ.40 లక్షల ఆస్తినష్టం
- రాజకీయ కక్షతోనే అంటున్న బాధితుడు
- ఏడుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు

వైసీపీ నేతల దౌర్జన్యకాండ



విలేకరులతో మాట్లాడుతున్న బాధితుడు వెంకటప్రసాద్

ఆమదాలవలస, ఫిబ్రవరి 23: పట్టణంలో శుక్రవారం వేకువజామున వైసీపీ నేతలు దౌర్జన్యకాండకు తెగబడ్డారు. రాజకీయ కక్షతో లక్ష్మడిపేట సమీపంలో ఉన్న కోళ్ల ఫారాన్ని ఎక్స్‌కవేటర్‌తో ధ్వంసం చేశారు. దీంతో రూ.40 లక్షల ఆస్తినష్టం సంభవించింది. ఈ ఘటనకు కారణమైన ఏడుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడు కిల్లి వెంకటప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ.. తాను లక్ష్మడిపేట సమీపంలో షెడ్లు వేసి కోళ్లఫారం నడుపుతున్నట్లు తెలిపాడు. బ్రాయిలర్ కోళ్లు, నాటుకోళ్లు, కౌజుపిట్టలు, గిరిరాజా కోళ్లు, గొర్రెలు పెంపకం చేపట్టి నాలుగు కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పాడు. ఇటీవల తాను జనసేన, టీడీపీ సానుభూతిపరుడిగా వ్యవహరించడంపై జీర్ణించుకోలేని స్థానిక వైసీపీ నాయకులు తనపై కక్షగట్టారని వాపోయాడు. శుక్రవారం వేకువజామున వచ్చి కాపలాదారులను బెదిరించి ఎక్స్‌కవేటర్‌తో కోళ్లఫారం షెడ్‌లను కూలదోశారని, దీంతో రూ.40 లక్షల ఆస్తినష్టం వాటిల్లిందని కన్నీరు మున్నీరయ్యాడు. విషయం తెలుసుకున్న జనసే పార్టీ ఆమదాలవలస నియోకవర్గ కన్వీనర్ పేడాడ రామ్మోహన్ సంఘటనా స్థలానికి చేరుకొని బాధితుడిని పరామర్శించారు. అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలకు అడ్డూఅదుపు లేకుండా పోతుందని, సీఎం స్థాయి ఉంచి సాధారణ కార్యకర్త వరకూ రాష్ట్రాన్ని మరో బీహార్‌గా మారుస్తున్నారని మండిపడ్డారు. కోళ్ల ఫారం యజమాని వెంకటప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ దివాకర్ యాదవ్, ఎస్ఐ కె.వెంకటేష్, పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ధ్వంసమైన ఆస్తులను పరిశీలించి సాక్షుల నుంచి వివరాలను సేకరించారు. సీఐ మాట్లాడుతూ.. బాధితుడు వెంకటప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైసీపీకి చెందిన మాజీ కౌన్సిలర్ దుంపల చిరంజీవరావుతో పాటు మరో ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎక్స్‌కవేటర్‌ను సీజ్ చేశామన్నారు. కోళ్లఫారం ధ్వంసం విషయంలో స్థల లీజు వివాదమే కనిపిస్తుంది తప్ప ఎటువంటి రాజకీయ కోణం లేదనిపిస్తుందని తెలిపారు. కేసు దర్యాప్తు చేసి పూర్తిస్థాయి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. కాగా, ఈ విషయంపై ఆరోపణలు ఎదుర్కొంటున్న కూన నాగమ్మ మాట్లాడుతూ.. 'నా స్థలాన్ని వెంకటప్రసాద్‌కు ఐదు సంవత్సరాలకు లీజుకు ఇచ్చాను. గడువు ముగిసినప్పటికీ కోళ్ల ఫారాన్ని ఖాళీ చేయకుండా లీజు పత్రాలను 15 సంవత్సరాలుగా తారుమారు చేసి కోర్టు ద్వారా నోటీసులు పంపించాడు. దీంతో సహనం కోల్పోయి నా స్థలాన్ని స్వాధీన పర్చుకొనే ప్రయత్నం చేశామ'ని తెలిపారు.


ఎచ్చెర్ల: బాబు ష్యూరిటీ పత్రం అందజేస్తున్న కళావెంకటరావు


కంచిలి: గోకర్ణపురంలో కరపత్రాలు అందజేస్తున్న టీడీపీ నాయకులు


జి.సిగడాం: బాతువ గ్రామస్తులకు సూపర్‌సిక్స్ పథకాలపై వివరిస్తున్న టీడీపీ నాయకుడు కూర్మారావు

'సూపర్ సిక్స్'తో సంక్షేమ పాలన

● బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో సూపర్‌సిక్స్ పథకాలపై టీడీపీ నాయకుల ప్రచారం

టీడీపీ అధినేత ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలతో సంక్షేమ పాలన సాధ్యమని ఆ పార్టీ నాయకులు తెలిపారు. శుక్రవారం జిల్లాలో బాబూ ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు.

● **ఎచ్చెర్ల:** టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకటరావు తెలిపారు. అరిణాం అక్కివలస, చిలకపాలెం గ్రామాల్లో సూపర్ సిక్స్ కార్య క్రమంలో పాల్గొని ఇంటింటా ప్రచారం చేసి, పథకాలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెండు మల్లేశ్వరరావు, వావిలపల్లి రామకృష్ణ, అన్నెపు భువనేశ్వరరావు, గాలివెంకటరెడ్డి, పైడి అన్నంనాయుడు, గట్టెం శివరామ్, గాడు రాజారావు పాల్గొన్నారు.

● **జలుమూరు:** మండలంలోని దరివాడ పంచాయతీ ఊడిగలపాడులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీసర్పంచ్ సంపతిరావు చెత్తారావు మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చల్ల నారాయణ, కూన లక్ష్మణ, పేడాడ సంజీవరావు, సంపతిరావు లక్ష్మణరావు పాల్గొన్నారు.

●**జలుమూరు (సారవకోట):** సూపర్ సిక్స్ పథకాలతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని సారవకోట మండల టీడీపీ అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ తెలిపారు. మండలంలోని బద్రి, లక్ష్మీపురంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి చల్ల ఆనందరావు, టీడీపీ నాయకులు ఇప్పిలి సత్యం, ఇప్పిలి చంద్రయ్య, జాన నాగరాజు, పొన్నాన గోపి, బలగ రవి, మంత్రి వెంకటేష్, బలగ భాస్కర్ పాల్గొన్నారు.

● **పోలాకి:** వైసీపీ అరాచకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాని మాజీ ఎమ్మెల్యే బగ్గురమణమూర్తి పిలుపునిచ్చారు. చీడివలసలో బాబూ ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన పోలాకి కనకదుర్గాభవానీని జాతరను సందర్శించారు. ఆయన వెంట ఎంపీ నాయుడు, బైరిభాస్కరరావు, రాంబాబు, రామారావు, పల్లి సూరిబాబు, పాగోటిఅశోక్, కంచు బాబూరావు పాల్గొన్నారు.

●**కంచిలి:** గోకర్ణపురం పంచాయతీలో బాబు ష్యూరిటీ - భవిష్యతుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు జి.మన్మధరావు, రవిపాల్గొన్నారు.

● **జి.సిగడాం:** చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కూనుబిల్లి కూర్మారావు, పార్టీ మండలాధ్యక్షుడు కుమరాపు రవికుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి టంకాల మౌళీశ్వరరావు తెలిపారు. బాతువ, డీఆర్‌వలస, పెంట, టీడీవలస, సీతంపేట, దేవరవలస, నడిమివలస తదితర గ్రామాలలో బాబుష్యూరిటీ- భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రంలో మక్క నారాయణరావు, కూనుబిల్లి శ్రీనివాసరావు, మీసాల అశోక్‌బాబు, కె.సంతోష్‌కుమార్, జక్కంపూడి దాసు. శాసపు రాంప్రసాద్ పాల్గొన్నారు.

●**లావేరు:** మండలంలోని అప్పాపురంలో తెలుగుయువత మండలాధ్యక్షుడు గంట్యాడ మహేష్‌ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీకార్యక్రమంలో భాగంగా సూపర్-6 పథకాలపై అవగాహన కల్పించారు.


లావేరు: సూపర్-6 పథకాల కరపత్రం అందజేస్తున్న నాయకులు


జలుమూరు: ఊడిగలపాడులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు


సారవకోట మండలంలోని బద్రి గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రం అందజేస్తున్న కత్తిరి వెంకటరమణ


పోలాకి:బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహిస్తున్న బగ్గు రమణమూర్తి

పలాసలో గంజాయి స్వాధీనం

పలాస: పలాస రైల్వే స్టేషన్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం రైల్వేపోలీసులు 16.80కిలోల గంజాయిస్వాధీనం చేసుకున్నారు. రైల్వేపోలీసుల కథనం మేరకు.. పలాస రైల్వేస్టేషన్‌లో ఎస్ఐ షరీఫ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. గజపతి జిల్లా పారమగుడ గ్రామానికి చెందిన ఆశీష్‌నాయక్ 16.80 కిలోల గంజాయిని ఆర్.ఉదయగిరిలో కొనుగోలుచేసి సికింద్రాబాద్ తరలిస్తుండగా పట్టుబడ్డాడు.ఈ మేరకు విశాఖ రైల్వేకోర్టులో నిందితున్ని ప్రవేశపెట్టినట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

బేతాళపురంలో ఒడిశా మద్యం..

హరిపురం: మందస మండలంలోని బేతాళపురంలో ఎస్ఈబీ సీఐ జైభీం ఆధ్వర్యంలో ఒడిశా మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఇక్కడ అమ్మకాలు జరుపుతుండగా దాడులుజరిపి 96 బీరు సీసాలు స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్టు చేశారు. ఈ మేరకు కదంబాల చంద్రశేఖర్‌ను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. దాడుల్లో ఇంటెలిజెన్స్ సీఐ కుర్మారావు, ఎస్ఐ చంద్రమోహన్‌లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

రైస్‌మిల్లుల్లో నగదు చోరీ

కోటబొమ్మాళి: కోటబొమ్మాళిలోని సూర్యరత్న, సీతారామమోడరన్ రైస్ మిలుల్లో గురువారం సుమారు రూ.2లక్షలతో పాటు సీసీ కెమెరాల సామగ్రి గుర్తుతెలియని వ్యక్తులుచోరీలకు పాల్పడ్డారు. పోలీసులకథనం మేరకు.. సూర్యరత్న మిల్లులో వాచ్‌మెన్‌కు కత్తి చూపించి భయపెట్టి పక్కకు నెట్టి ఆఫీస్ తాళాలు పగులగొట్టారు. సుమారు రూ. 1.50లక్షలు, ఇతర సామగ్రి తస్కరించి గోడదూకి పరారైనట్లు రైస్‌మిల్లు యజమాని సకలభక్తుల వైకుంఠరావు పోలీసులకు ఫిర్యాదుచేశారు.సీతారామ మెడరన్ రైస్‌మిల్లులో గేటు తాళం తీయకుండా గోడ దూకి వచ్చి కార్యాలయ తాళాలు పగటు గొట్టి రూ. 50వేలుపైన నగదు, సీసీ కెమెరాల సామగ్రి చోరీకి పాల్పడ్డారు. శుక్రవారం ఉదయం మిల్లు డ్రైవర్ గేటు తాళంతీసి లోపలకు వెళ్లి చూడగా కార్యాలయ తాళం పగులగొట్టి ఉండడంతో మిల్లు యజమాని బోయిన ద్వారకాకు తెలియజేయడంతో ఆయన పోలీ సులకు ఫిర్యాదుచేశారు.ఈమేరకు పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు. సూర్యరత్న మిల్లు వాచ్‌మెన్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తుచేస్తున్నారు. దర్యాప్తులో టెక్కలిడీఎస్పీ డి.బాలచంద్రారెడ్డి, సీఐ సూర్యచంద్రమౌళి, ట్రైనీడీఎస్పీ సీహెచ్ రాజా, స్థానిక ఎస్ఐ షేక్‌మహ్మద్ అలీ, సంతబొమ్మాళి ఎస్ఐ సిద్దార్థ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

హెల్త్‌వర్కర్లను నియమించాలి


విద్యార్థిని మృతిపై అడిగితెలుసుకుంటున్న జనసేన నాయకులు

మెళియాపుట్టి: తక్షణమే ఆశ్రమపాఠశాలల్లో హెల్త్‌వర్కర్లను నియమించాలని దండకారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు సవరకుమార్, ఆదివాసీసేన రాష్ట్రప్రధానకార్యదర్శి వరహాల కృష్ణారావు కోరారు. శుక్రవారం భరణికోట ఆశ్రమపాఠశాలలోఅనారోగ్యానికి గురై మృతిచెందిన నందిని కుటుంబాన్ని జక్కర వీధిలో పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అశ్రద్ధ వల్లే గిరిజన విద్యార్థులు మృతి చెందుతున్నారని ఆరోపించారు.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

భరణికోట ఆశ్రమపాఠశాల విద్యార్థిని మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని జనసేన పాత పట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి గేదెల చైతన్య తెలిపారు. ఈ మేరకు నందిని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశ్రమపాఠశాలలో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు దుక్క బాలరాజు పాల్గొన్నారు.

చెప్పకుండా ఎలా చదును చేస్తారు?

● టెక్కలిపట్నంలో బాధితుల ఆవేదన

పలాస రూరల్: మండలంలోని టెక్కలిపట్నంలో సర్వేనెంబరు 67-20లో ఉన్న 1.82సెంట్లస్థలాన్ని స్థానికనాయకులు తమకు చెప్పకుండా ఎలా చదును చేస్తారని నందిగాం మండలం బాణాపురానికి చెందిన బాధితులు పైల షణ్ముఖరావు, పైల నారాయణరావు వాపోతున్నారు. 1985లో ప్రభుత్వం 1.82 సెంట్లకు పట్టాఇచ్చిందని, అప్పటినుంచి ఆ స్థలం తమ ఆధీనంలో ఉందని, ఆన్‌లైన్‌లో 1బి వేరొకరి పేరుతో వస్తోందని తెలిపారు. స్థలానికి చుట్టూ పంట భూమి ఉండడంతో సాగునీరు కోసం గతంలో ఈ స్థలంలో గుంట తవ్వి మళ్లించే వాళ్లమని చెప్పారు. ఈనేపథ్యంలో పంచాయతీ పెద్దలు రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి 67/20లో స్థలానికి డిజిటల్ సంతకం చేయకుండా అడ్డుకుంటున్నారని వాపోయారు. తమ స్థలంలో నీటి గుంటను అభివృద్ధి చేస్తున్నామని పంచాయతీ పెద్దలు చెబుతున్నారని, తమ భూములపై వారి ఆధిపత్యం ఏమిటని ప్రశ్నించారు. ఈవిషయంపై ఇప్పటికే తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయానికి ఫిర్యాదు చేశామని తెలిపారు. కాగా ఎఫ్ఎంబీ, 1బిపరిశీలించి అది గ్రామానిదా, బాధితులదా తేలుస్తామని వీఆర్వో సోమేశ్వరరావు ఆంధ్రజ్యోతికి తెలిపారు.అలాగేతాను ఇటీవల నియమితులయ్యానని, ఈ అంశంపై పరిశీలించి న్యాయం చేస్తామని తహసీల్దార్ ఎస్‌వీఎస్‌నాయుడు చెప్పారు.

యువత భాగస్వామ్యం కావాలి

నరసన్నపేట: నవ సమాజనిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని రిటైర్డు తహసీల్దార్, ఆధ్యాత్మిక వేత్త ఉప్పు లింగరాజు సూచించారు. శుక్రవారం పట్టణంలో గల ఇందిరానగర్‌లో ఒక ప్రైవేటు కళాశాల ఆధ్వర్యంలో జరిగిన ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభించారు. కార్యక్ర మంలో కాలనీ సొసైటీ అధ్యక్షుడు చింతు రామారావు, దుర్గాప్రసాద్, శ్రీను, ఆనంద్, కేశవరావు పాల్గొన్నారు.

మెళియాపుట్టిలో కుండపోత వర్షం


రోడ్డుపై చేరిన వర్షం నీరు

మెళియాపుట్టి: మెళియాపుట్టిలో శుక్రవారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. కొద్దిరోజులు ఎండలు పెరుగుతున్న తరుణంలో వర్షం కురవడంతో ఉపసమనం లభించింది. అరగంట పాటు కురిసిన వర్షానికి రోడ్లుపైనీరుచేరింది. ఈ వర్షం జీడి,మామిడి పంటకు ఉపయోగపడుతుందని రైతులు తెలిపారు.

అటవీ హక్కులపై అవగాహన

మెళియాపుట్టి: అటవీహక్కుల చట్టంపై అవగాహన అవసరమని వెలుగుఅసోసియేషన్ రిసోర్స్‌పర్సన్ జి.జగన్నాథం,నాగరాజుతెలిపారు. శుక్రవారం కేరాశింగి పంచాయతీలో అటవీ హక్కుల చట్టంపె అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కళ్యాణి, హరిచంద్రరావు పాల్గొన్నారు.

నందిగాం చేరిన ఆత్మగౌరవ యాత్ర

నందిగాం: ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉత్తరాంధ్ర ఆత్మగౌరవయాత్ర శుక్రవారం నందిగాం చేరింది. ఈ సందర్భంగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్ట రామారావు యాత్ర ముఖ్య ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ సామ నారాయణరావు పాల్గొన్నారు.

నేడు కొత్తమ్మతల్లి వార్షికోత్సవం

నందిగాం: కణితివూరులో కొత్తమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం శనివారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలతో పాటు సామూహిక కుంకుమార్చనలు, హోమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

'పది' విద్యార్థుల్లో భయం తొలగించాలి

నరసన్నపేట: పదోతరగతి విద్యార్థులకు పరీక్షలపై భయంతొలగించేలా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని ఎంఈవో ఉప్పాడ శాంతారావు సూచించారు. శుక్రవారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో ప్రీఫైనల్ పరీక్షలను పరిశీలించారు.అనంతరం పట్టణంలో పలు ప్రైవేటుపాఠశాలల్లో ఎఫ్ఏ-4 పరీక్షలను పరిశీలించారు.

పత్రికలపై దాడులు సరికాదు

వజ్రపుకొత్తూరు: పత్రికలు, విలేకరులు, సిబ్బందిపై దాడులకు పాల్పడడం సరైన పద్ధతికాదని సీపీఎం నాయకులు బి.ఆనందరావు, ఎన్.మోహనరావు పేర్కొన్నారు. మీడియాపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి ఖూనీ చేయడమేనని తెలిపారు. శుక్రవారం నగరంపల్లిలో విలేకరులతో మాట్లాడారు. రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాపర్‌పై దాడిచేయడంతో పాటు కర్నులులో ఈనాడుపై దాడిని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. పత్రికలపై దాడులకు దిగిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాస్కరరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

తుని నుంచి అయోధ్యకు సైకిల్ యాత్ర

పలాస: తుని పట్టణానికి చెందిన ప్రసన్నవర శివకుమార్, రాజు, శ్రావణ్‌కుమార్‌తో కూడిన బృందం జై శ్రీరామ్ అనే నినాదంతో అయోధ్య వరకూ 1650 కిలోమీటర్ల సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు శుక్రవారం వీరి సైకిల్ యాత్ర పలాస-కాశీబుగ్గ చేరుకోవడంతో శ్రీరామభక్తులు వారికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా శివకుమార్ బృందం సభ్యులు మాట్లాడుతూ అయోధ్యలో రామమందిరం నిర్మాణం కళ నెరవేరడంతో సైకిల్‌పై వెళ్తున్నామని తెలిపారు.


పలాస చేరిన సైకిల్‌పై అయోధ్య వెళ్తున్న ప్రసన్నవరశివకుమార్ బృందం

మలగాం మాజీ సర్పంచ్ టీడీపీలో చేరిక


రట్టి పెరుమాళ్లును టీడీపీ కండువావేసి ఆహ్వానిస్తున్న అచ్చెన్నాయుడు

సంతబొమ్మాళి/టెక్కలి: సంతబొమ్మాళి మండలంలోని మలగాం మాజీ సర్పంచ్, వైసీపీ నాయకుడు రట్టి పెరుమాళ్లు శుక్రవారం నిమ్మాడలో టీడీపీ రాష్ట్రఅధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. కండువా కప్పి ఆయన్ను ఆహ్వానించారు. కార్యక్రమంలో దుపాన రమణారెడ్డి,మలగాం వైస్‌సర్పంచ్ లచ్చయ్యసూరాడ ధనరాజ్,ఎంపల్లి జోగారావులు పాల్గొన్నారు.

'రా.. కదలిరా' విజయవంతం చేయాలి: బగ్గు

నరసన్నపేట: శ్రీకాకుళంలో ఈనెల 26నజరిగే రా.. కదిలిరా సభను విజయవంతం చేసేందుకు గ్రామాల్లో టీడీపీ సానుభూతిపరులను తీసుకురావాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బగ్గు రమణమూర్తి కోరారు. శుక్రవారం టీడీపీ పట్టణ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబునాయుడు బహిరంగసభకు క్లస్టర్ కోఆర్డినేటర్లు, కుటుంబ సారధులు, బూత్‌కన్వీనర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులతో పాటు టీడీపీ సానుభూతిపరులను సభకు తరలించాలని కోరారు.

26న చలో కలెక్టరేట్

టెక్కలి: రైస్‌మిల్లు కార్మికులు సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 26న నిర్వహించే చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు హనుమంతు ఈశ్వరరావు కోరారు. శుక్రవారం టెక్కలిలో రైస్‌మిల్లు కార్మికులతో ఏర్పాటుచేసిన కార్య క్రమంలో కలిసి మాట్లాడుతూ రైస్‌మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. సమావేశంలో సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లు పారదర్శకంగా పనిచేయాలి: పీడీ

సంతబొమ్మాళి: ఫీల్డ్ అసిస్టెంట్లు పారదర్శకంగా పనిచేయాలని డ్వామా పీడీ చిట్టిరాజు కోరారు. శుక్రవారం సంతబొమ్మాళిలో ఉపాధి పథకం సామాజికతనిఖీ ప్రజావేదిక నిర్వహించారు.మండలంలో 2022-23ఆర్థికసంవత్స రంలో 1,438 పనులకుగాను రూ.18.92 కోట్లు ఖర్చు చేయడంపై సామాజిక తనిఖీ నిర్వహించినట్లు ఎస్ఆర్పీ కన్నారెడ్డి తెలిపారు.కార్యక్రమంలో జడ్పీటీసీ పాల వసంతరెడ్డి, పీఏసీఎస్‌చైర్మన్ జగన్నాయకులు, ఏపీవో వాసునాయుడు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

పాతపట్నం: విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రధానోపాధ్యాయుడు పి.సూర్యనారాయణ కోరారు. శుక్రవారం లాబర గిరిజన సంక్షేమ ఆశ్రమఉన్నత పాఠశాలకు పాతపట్నానికి చెందిన రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పారశెల్లి రామరాజు పరీక్ష సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టెక్కలిలో కోటి గోవిందనామాల సప్తాహం

టెక్కలి: టెక్కలిలో మాఘపౌర్ణమి పురస్కరించుకొని కోటి గోవిందనామాల సప్తాహం నిర్వహించనున్నట్లు మాజీ సర్పంచ్ టంకాల పావనీరాణి ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మశ్రీ మామిడి వైకుంఠరావుశర్మ, యోగా గురువు గేదెల చంద్రశేఖర్, ఆధ్యాత్మిక వేత్త దుక్క రమేష్‌రెడ్డికార్యక్రమంలో పాల్గొంటున్నారని, వేంకటేశ్వర గీతాపఠన బృందంతో పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మార్చి 1న 24వేల రుద్రాక్షలతో రుద్రాక్షల యజ్ఞం, 2న మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

దిలీప్ కుటుంబాన్ని ఆదుకోవాలి

టెక్కలి: తలగాం గ్రామ సచివాలయం ఎనర్జీఅసిస్టెంట్ ఎండ దిలీప్ మృతికి కారకులైన వారిని చట్టపరంగా శిక్షించాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బోకర నారాయణరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మృతిపై పోలీసులు సమగ్రంగా దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్‌చేశారు. విద్యుత్‌శాఖ అధికారులు దిలీప్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

శ్రీముఖలింగేశ్వరాలయ అభివృద్ధికి రూ.కోటి

● సీజీఎఫ్ నిధులు మంజూరుచేస్తూ కమిషనర్ ఉత్తర్వులు

జలుమూరు: శ్రీముఖలింగేశ్వరాలయ అభివృద్ధి పనులకు దేవదాయశాఖ కమిషనర్ కోటి రూపాయలు సీజీఎఫ్ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు ఆలయ ఈవో పి.ప్రభాకరరావు తెలిపారు. ఈ నిధులు యాత్రికుల విశ్రాంతి భవనాలు నిర్మాణానికి, సామూహిక మరుగుదొడ్లు నిర్మాణానికి వెచ్చించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు వెల్లడించారు. పనులకు యుద్ద ప్రాతిపదికన అంచనాలు రూపొందించి ప్రారంభించాలని సూచించారని తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంపై సర్పంచ్ టి.సతీష్, ఎంపీటీసీ కె.హరిప్రసాద్ హర్షంవ్యక్తంచేశారు.

లక్ష్యసాధనకు కృషి చేయాలి: ప్రిన్సిపాల్

మందస: విద్యార్థులు సాధనకు కృషిచేయాలని మందస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ శరత్‌బాబు సూచించారు. గత ఏడాది ఇంటర్ పరీక్షల్లో 403 మార్కులు సాధించిన విద్యార్థిని పూజగౌడ, తల్లిదం డ్రులకు మందసలోని కళాశాలఆవరణలో శుక్రవారం సన్మానించారు. ఈ సం దర్భంగా పూజగౌడకు రూ.ఐదు వేలుఅందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణమోహన్, ప్రవీణ్, రమణ మూర్తి, బబులాసాహు, విజయలక్ష్మి, గోవిందరాజులు, లీలావతి, నాగభూషణం, జానకిరావు, రవికుమార్ పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం

పలాస రూరల్: తమ మేనిఫెస్టోలో రైతులసంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామమని జనసేన నియోజకవర్గ నాయకుడు దుర్గారావు తెలిపారు. శుక్రవారం బొడ్డపాడులో జనంజనం జనసేన ప్రభంజనం కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమంలో జనసేన నాయకులు పి.చిరంజీవి, హేమ సుందర్, బొడ్డు మోహనరావు, గూడ సంజయ్ పాల్గొన్నారు.


జనంజనం జనసేన ప్రభంజనం కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

రైతుల సమస్యలు పరిష్కరించాలి

● జిల్లా వ్యాప్తంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసనలు

కేంద్రం ప్రభుత్వం తక్షణమే రైతుల సమస్యలు పరిష్కరించాలని, మద్దతు ధరకు చట్ట బద్ధత కల్పించాలని పలు ప్రజా సంఘాలు కోరాయి.పంజాబ్-హరియాణా సరిహద్దులో రైతులు చేపడుతున్న నిరసనలకు మద్దతుగా జిల్లా వ్యాప్తంగా రైతు, కార్మిక సంఘాలు శుక్రవారం ప్రదర్శనలు నిర్వహించాయి.

●**హరిపురం:** మందస మండలంలోని రాధాకృష్ణాపురం రైస్‌మిల్లుల కూడలి వద్ద ప్రభుత్వంరైతులకు వ్యతిరేకంగాచేపడుతున్న విధానాలపై రైతులు, కూలీలు శుక్రవారం బ్లాక్‌డే పాటించి నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె.మోహనరావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి మాట్లాడుతూ మృతిచెందిన రైతుకుటుంబానికి కోటి రూపాయాలు పరిహారాన్ని చెల్లించాలని కోరారు కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ధర్మారావు, లక్ష్మీనారాయణ, కేశవరావు, దుర్యోధన, ఏకాశి, బాలకృష్ణ పాల్గొన్నారు.

●**పలాస:** హర్యానా-పంజాబ్ సరిహద్దులో ప్రధాని నరేంద్రమోడి ఆదేశాల మేరకే పోలీసులు రైతులపై కాల్పులు జరిపారని అఖిలభారత రైతుకూలీ సంఘంరాష్ట్ర అధ్యక్షుడు వంకల మాధవరావు ఆరోపించారు. జంటపట్టణాల్లోని సూదికొండలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్‌వీరాస్వామి, కూర్మారావు, భీమారావు వినోద్‌కుమార్, బంగ్లాకుమార్, రామారావు పాల్గొన్నారు.


హరిపురం:నిరసన తెలుపుతున్న రైతుసంఘం నాయకులు

●**అరసవల్లి:** కేంద్రం, హర్యానలోని బీజేపీ ప్రభుత్వాలు స్పందించి రైతుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతంచేస్తామని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి పి.తేజేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.సింహాచలం, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పి.చంద్రరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెలమల రమణ హెచ్చరించారు. కార్మిక సంఘాల ఐక్యవేదిక దేశవ్యాప్త నిరసనలో భాగంగ సీఐటీయూ, రైతు, కౌలురైతు, ఐద్వా, వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని అంబేద్కర్ జంక్షన్‌లో ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కె.నాగమని, అల్లాడ లక్ష్మి, శ్రీదేవి ప్రాణిగ్రాహి, సురేష్, ఎం.గోవర్ధనరావు, వై గోపాలుడు, కె.అప్పారావు, డి.పార్వతీశంచ ఎం.ఆదినారాయణమూర్తి, వెంకట్, ఎ.సత్యనారాయణ,ఐద్వా, ఏఐటీయూసీ, బీఎస్ఎన్ఎల్, పెన్షనర్లు, జన విజ్ఞాన వేదిక, మెడికల్ రిప్స్, పాల్గొన్నారు.



పలాస: సూదికొండ కాలనీలో నిరసన తెలుపుతున్న రైతుకూలీసంఘం నాయకులు



అరసవల్లి: ధర్నా నిర్వహిస్తున్న రైతు సంఘాల నాయకులు


అరసవల్లి: ఎర్రన్నాయుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ రామ్మోహన్, టీడీపీ శ్రేణులు,


ఇచ్ఛాపురం పాత బస్టాండ్ జంక్షన్‌లో..


మెళియాపుట్టి: కొసమాలలో..


ఎల్ఎన్ పేట: యంబరాం గ్రామంలో..


వజ్రపుకొత్తూరు: నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు


నరసన్నపేట: జట్టు కళానీ యూనియన్ భవనం వద్ద..

ఎర్రన్న ఆశయాలను నిలబెడదాం

● ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు

అరసవల్లి: కేంద్ర మాజీ మంత్రి, దివంగత కింజరాపు ఎర్రన్నాయుడి ఆశయాలు నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎర్రన్నాయుడి జయంతి సందర్భంగా స్థానిక 80 అడుగుల రోడ్డులో, ఏడురోడ్ల జంక్షన్ వద్ద, శ్రీకాకుళం నగర ఆర్చ్ వద్ద మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, ఇతర పార్టీ శ్రేణులతో కలిసి ఎర్రన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్టేడియం వద్ద గల ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ పాల్గొని మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లాపై ఒక చెరగని ముద్ర వేసిన వ్యక్తి ఎర్రన్నాయుడని కొనియాడారు. అన్ని వర్గాలు, పార్టీల వారిని సమానంగా ఆదరించి విశిష్ట సేవలందించి, చిరస్మరణీయుడిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన ఎర్రన్న ఆశయం టీడీపీ గెలుపుతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్న ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, టీడీపీ నాయకులు పీఎంజే బాబు, బొనిగి భాస్కరరావు, తోణంగి వెంకన్నయాదవ్, సింతు సుధాకర్, ఎస్వీ రమణ మాదిగ, మాదారపు వెంకటేష్, కొర్ను నాగార్జున ప్రతాప్, ప్రధాన విజయరాం, కొమ్మనాపల్లి వెంకటరామరాజు, గొండు శంకర్, అంబటి లక్ష్మీరాజ్యం, గొండు జగపతి, కవ్వాడి సుశీల, కొమర కమల తదితరులు పాల్గొన్నారు.

అలాగే జిల్లా వ్యాప్తంగా ఎర్రన్నాయుడి జయంతి కార్యక్రమాలు వేడుకగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.


అరసవల్లి: సింగుపురం గ్రామంలో..


టెక్కలి: నివాళులర్పిస్తున్న టీడీపీ కార్యకర్తలు


కొత్తూరు: ఎర్రన్నాయుడి విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే కలమట


హరిపురం: నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు


పలాస: ఎర్రన్నాయుడు చిత్రపటం వద్ద..


పోలాకిలో..

రోడ్డు ప్రమాదంలో విజయవాడ వాసి దుర్మరణం


రామకృష్ణ (ఫైల్)


కంచిలి: మండలంలోని జాడుపూడి వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయవాడకు చెందిన నిడమనూరు రామకృష్ణ(39) అనే వ్యక్తి దుర్మరణం చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామకృష్ణ, సయ్యాద్ సికిదర్ కలిసి పాత ప్రొక్లెయినర్ కొనుగోలు చేసేందుకు విజయవాడ నుంచి దుర్గాపూర్‌కు కారులో బయలుదేరారు. డ్రైవర్ ఆర్.శేషుబాబు నిర్లక్ష్యం కారణంగా జాడుపూడి వద్ద కారు డివైడర్‌ను ఢీకొంది. దీంతో రామకృష్ణకు బలమైన గాయాలు తగలడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. సయ్యద్ సికిదర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంచిలి హెచ్‌సీ అప్పలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వమరవల్లి సర్పంచ్ మృతి


లక్ష్మీబాయి (ఫైల్)

గార: వమరవల్లి పంచాయతీ సర్పంచ్ సుగ్గు లక్ష్మీబాయి(93) శుక్రవారం అనారోగ్యంతో మరణించారు. ఈమె గతంలో కూడా రెండు దఫాలుగా సర్పంచ్‌గా కూడా పని చేశారు. కొత్తమ్మగా ఈమె అందరికీ సుపరిచితురాలు. గతంలో ఈమె మహిళా మండలి అధ్యక్షురాలుగా ఎన్నో సాంఘిక, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ద్వారా మన్ననలు, పలు పురస్కారాలు అందుకున్నారు. వేణుగోపాలస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మధురెడ్డి ఈమె కుమారుడే. ఈమె కోడలు కూడా ఎంపీటీసీ సభ్యురాలిగా ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీపీ గొండు రఘురామ్, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పరామర్శించారు.

ఎక్కువ కేసులు రాజీ చేయాలి


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా న్యాయాధికారి మౌలానా

గుజరాతీపేట: జిల్లాలో మార్చి 9న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ కేసులు రాజీ చేయాలని జిల్లా న్యాయాధికారి జునైద్ అహ్మద్ మౌలానా తెలిపారు. జిల్లాలోని న్యాయాధికారులతో శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. కేసుల రాజీ నిమిత్తం ముందుగా సంబంధిత పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు లేబర్ డిపార్ట్‌మెంట్‌తోపాటు ఇతర శాఖలతో సమన్వయమై ఎక్కువ కేసులు రాజీ అయ్యేటట్టు చేయాలని సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో న్యాయాధికారులు శ్రీదేవి, భాస్కరరావు, అనురాధ, బాబు, శ్రీనివాసరావు, ఆర్.సన్యాసినాయుడు పాల్గొన్నారు.

నేడు అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

లావేరు: మండలంలోని గుమడాంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని శనివారం ఉదయం 9 గంటలకు ఆవిష్కరించనున్నట్లు అంబేడ్కర్ ఇండియా మిషన్ (ఏఐఎం) ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి నేతల అప్పారావు, గుమడాం జైభీమ్‌యూత్ లీడర్ సంతుబాబు, రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఐఎం వ్యవస్థాపకుడు, రాష్ట్ర ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ పీవీ సునీల్ కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు.

5, 6 తేదీల్లో విబ్రాంత్ ఫెస్టివల్

ఎచ్చెర్ల: బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మార్చి 5, 6 తేదీల్లో విబ్రాంత్ విస్టా ఫెస్టివల్ నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ సీహెచ్ రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వర్సిటీ వీసీ రజని ఉత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సృజనాత్మకత ఆలోచనలు పెంచడానికి ఫెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ బి.అడ్డయ్య, అధ్యాపకులు జి.రామకృష్ణ, వీఎస్ఎస్ వెంకటేష్, టి.భవానీ తదితరులు పాల్గొన్నారు.

27న గ్రీవెన్స్ డే

అరసవల్లి: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఈ నెల 27న గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీఎంహెచ్‌వో బొడ్డేపల్లి మీనాక్షి తెలిపారు. పీహెచ్‌సీలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల ఉద్యోగులు తమ సమస్యలపై వినతులు ఇవ్వాలని కోరారు. ఉద్యోగులకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కరిస్తామని తెలిపారు.

వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వాలి

కలెక్టరేట్: వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు త్వరితగతిన ఇచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా బోర్డు సభ్యుడు గొండు రఘురాం కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సలహా బోర్డు సమావేశంలో ఆయన మాట్లాడారు. మత్స్యశాఖపై మండల స్థాయిలో చర్చించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక దిగుబడులు ఇచ్చే కొబ్బరి, అరటి మొక్కలను రాయితీపై పంపిణీ చేయాలని కోరారు. వ్యవసాయాధికారి శ్రీధర్ మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువులు, విత్తనాల ప్రణాళికలపై చర్చించారు. పశుసంవర్థక శాఖ జేడీ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ.. పశువులకు సంబంధించి హెల్త్ కార్డులు సరఫరా చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ అధ్యక్షుడు గొండు కృష్ణమూర్తి, వంశధార, మడ్డువలస ఎస్ఈలు డోల తిరుమలరావు, సుధాకర్, పౌరసరఫరాల మేనేజర్ శ్రీనివాసరావు, ఉద్యానవన ఏడీ ప్రసాదరావు, సభ్యులు, రైతులు, వ్యవసాయాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీల ప్రజావేదిక

జి.సిగడాం: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం మండల స్థాయి సామాజిక తనిఖీల ప్రజావేదికను నిర్వహించనున్నట్టు ఎంపీడీవో రామకృష్ణంరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌పీలు, సీఆర్‌పీలు, ఉపాధి క్షేత్ర సహాయలకులతో పాటు ఉపాధి సిబ్బంది విధిగా హాజరు కావాలని సూచించారు.

మంత్రి ధర్మానకు మతి పోయినట్టుంది

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్

అరసవల్లి: వలంటీర్లను వైసీపీ పార్టీ కోసం పనిచేయాలని మంత్రి ధర్మాన వ్యాఖ్యానించడం దారుణమని, ఆయనకు మతిపోయినట్టుందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ ఎద్దేవా చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజల సొమ్మును వలంటీర్లకు చెల్లిస్తూ తమ స్వంత పార్టీ పనులకు వారిని పురమాయించడం, ఏజెంట్లుగా పనిచేయాలని కోరడం అప్రజాస్వామికమని, రాజ్యాంగ విరుద్ధమన్నారు. మంత్రి ఏమైనా తమ రియల్ ఎస్టేట్ నిధుల్లోంచి వలంటీర్లకు జీతాలు చెల్లిస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ నెల 26న జిల్లాలో చంద్రబాబు పర్యటించనున్న రా... కదలి రా సభల్లో మంత్రులు ధర్మాన, సీదిరి అప్పలరాజు, స్పీకర్ తమ్మినేని సీతారాం సాగించిన దోపిడీలు, దౌర్జన్యాలు, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించనున్నామని తెలిపారు. వలంటీర్లు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని, ఒక పార్టీ కోసమో, నాయకుడి కోసమో పనిచేస్తే నష్టపోతారన్నారు. రాష్ట్రంలో 542 ఇసుక ర్యాంపులు ద్వారా రోజుకు రెండు వేల మెట్రిక్ టన్నుల ఇసుకను అక్రమంగా కొల్లగొట్టారని, దీని విలువ సుమారు రూ.లక్ష కోట్లపైనేనని, కేంద్ర సంస్థలే దీనిని నిర్ధారించాయన్నారు. జగన్‌రెడ్డి రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం అని అన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు రా..కదలి రా సభకు ప్రజలు నీరాజనం పడుతున్నారన్నారు. టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో ముగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ముగింపు అనంతరం ఎన్నికల శంఖారావం పూరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, మాజీ ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, కొండ్రు మురళి, కలమట వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విధ్వంసక పాలన


కేంద్ర పథకాలను వివరిస్తున్న రఘురాం

జి.సిగడాం: రాష్ట్రంలో విధ్వంసక పాలనకు వైసీపీ ప్రభుత్వం ఆజ్యం పోస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు వజ్జపర్తి రఘురాం అన్నారు. శుక్రవారం డీఆర్ వలస, బాతువ, గెడ్డకంచరాం, జాడ, ఎందువ, సర్వేశ్వరపురం, మునినివలస తదితర గ్రామాల్లో ప్రజాపోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీలో రాష్ట్రంలో అమలు చేస్తున్న కేంద్ర పథకాలను రాష్ట్ర పథకాలుగా చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇంటింటికి వెళ్లి కేంద్ర పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు పీవీ రత్నం, పైతివాడ పైడినాయుడు, గొర్లె శ్రీహరినాయుడు, మండల ప్రధాన కార్యదర్శి మీసాల రామకృష్ణ, గట్టెం అప్పలరాజు, తాడ్డి గౌరినాయుడు, పొగిరి దాశరథి తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యుని సన్నిధిలో సినీ నటుడు ప్రభాస్ శ్రీను



అరసవల్లి: ఆరోగ్యప్రదాత అరసవల్లి సూర్యనారాయణ స్వామివారిని శుక్రవారం సినీ నటుడు ప్రభాస్ శ్రీను దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. స్వామివారి ప్రసాదాలను ఆలయ సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ బీఎస్ చక్రవర్తి, అర్చకులు ఇప్పిలి రంజిత్ శర్మ, లక్ష్మణ్, ధనుంజయ పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

ఇచ్ఛాపురం: ఈదుపురం జడ్పీ హెచ్ఎస్ పాఠశాలకు చెందిన 20మంది క్రీడాకారులకు పాఠశాల మ్యాథ్స్ ఉపాధ్యాయులు ప్రశాంత్ లిమ్మాయి క్రీడా దుస్తులను వితరణగా అందించారు. అందించిన దుస్తులను శుక్రవారం పాఠశాల కమిటీ చైర్మన్ గౌరహరి బెహరా చేతులు మీదుగా అందజేశారు. హెచ్ఎం రామారావు, ఉపాధ్యాయులు భాస్కర్‌పాడీ, సురేష్‌పాడీ, సబితాకుమారి, ఉషారాణి పాల్గొన్నారు.

మల్లన్న పాగా ఊరేగింపు


మల్లన్నపాగాను ఊరేగిస్తున్న చేనేత కార్మికులు

పొందూరు: శ్రీశైలంలో భ్రమరాంబికా మల్లికార్జునస్వామివారికి పొందూరు చేనేత కార్మికులు ప్రత్యేకంగా నేసిన మల్లన్నపాగాను శుక్రవారం మండల కేంద్రం పొందూరు పట్టణంలో పురవీధుల్లో ప్రత్యేకంగా ఊరేగించారు. ఏటా శివరాత్రికి పొందూరు చేనేతవాడ నుంచి శ్రీశైలం ప్రత్యేక చేనేతవస్త్రాలు పంపిస్తారు. మల్లన్నకు, భ్రమరాంభకు, శనగల బసవన్నకు, వినాయకుడికి, నందికి వేర్వేరుగా వస్త్రాలు నేస్తారు. శివరాత్రి రోజున ఆలయ శిఖరాగ్రానికి మల్లన్నపాగాను వేస్తారు. మండల కేంద్రం లావేటివీధికి చెందిన చేనేత కార్మికుడు అంకం ప్రసాద్ ఎంతో నిష్టతో తయారుచేసిన వస్త్రాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీశైలం తరలిస్తారు.

బీజేపీ ప్రజాపోరు



సోంపేట: బారువ, చాపల గొల్లగండి, పల్లిగొల్లగండి, కొర్లాం, పాలవలస గ్రామాల్లో బీజేపీ ప్రజాపోరు- 2ను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమయంలో నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం ఆపకపోతే కూల్చేస్తాం

పొందూరు: ప్రభుత్వ స్థలంలో ఎటువంటి పత్రాలు లేకుండా నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని రెవెన్యూ అధికారులు ఆక్రమణదారులను హెచ్చరించారు. మండల కేంద్రంలో 192 సర్వే నెంబరులో అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలను రెవెన్యూ, పోలీసు, సర్వే అధికారులు శుక్రవారం పరిశీలించారు. నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరించినా నిర్మాణం జరపడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై నిర్మాణం చేపడితే కూల్చివేయడమే కాకుండా ఆర్ఆర్ చట్టం కింద కేసు నమోదు చేస్తామని ఆర్ఐ రాధ, సర్వేయర్ తమ్మయ్యస్వామి ఆక్రమణదారులను హెచ్చరించారు.

కేంద్ర పథకాలపై ప్రజలు సంతోషం

పొందూరు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలు సంతోషంగా ఉన్నారని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేడాడ సూరపునాయుడు అన్నారు. కింతలి, తోలాపి తదితర గ్రామాల్లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షులు లోలుగు సింహాచలం, చింతాడ అప్పారావు, పేరూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ కండువాలే పూలదండలుగా..


జనసేన పార్టీ కండువాలతో నూతన వధూవరులు

బూర్జ: కొమ్మువలస గ్రామంలో శుక్రవారం శివ్వాల సురేష్, ధరణి వివాహం జరిగింది. ఈ క్రమంలో వారిద్దరూ జనసేన పార్టీ కండువాలు పూల దండల్లా మార్చుకుని పెళ్లికి వచ్చిన వారిని ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనసేన పార్టీ సిద్ధాంతాలు మాకు నచ్చాయని, రానున్న ఎన్నికల్లో జనసేన-టీడీపీ ప్రభుత్వం రావాలని కోరుకుంటూ ఈ కండువాలు మార్చుకున్నామన్నారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొత్తకోట నాగేంద్ర, నాయకులు కోరుకొండ మల్లేశ్వరరావు, కొల్ల జయరాం, ఎంపీటీసీ విక్రమ్ గేదెల వాసు, శ్రీను, రమేష్, మీసాల జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేరాంధ్రగా మారిన ఆంధ్రప్రదేశ్

ఇచ్ఛాపురం: స్వర్ణాంధ్రప్రదేశ్‌ను నేరాంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే జనాలను బతకనిస్తారా అని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ల జయదేవ్ యాదవ్ అన్నారు. శనివారం పట్టణ పరిధిలో గల పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నేడు ఆంధ్రప్రదేశ్‌లో తాళిబన్లకు మించిన అరాచక పాలన, కిమ్‌ను మించిన జగన్ నియంతృత్వ ధోరణి నెలకొందన్నారు. మీడియా, ప్రజల స్వేచ్ఛను హరించాలనుకున్నవారి చరిత్రహీనులుగా మిగిలిపోతారన్నారు. కార్యక్రమంలో ఐటీడీపీ పట్టణ అధ్యక్షుడు సాలిన జగదీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విద్యార్థులకు అవగాహన



మాట్లాడుతున్న న్యాయాధికారి సన్యాసినాయుడు

గుజరాతీపేట: న్యాయ విద్యార్థులు తమ జ్ఞానం పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. జిల్లా న్యాయసదన్‌లో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్సిటీ లా కళాశాల విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ రాజ్యాంగం సమాజంలో అన్ని వర్గాల వారికి సమానమైన హక్కులు కల్పించాలని ఎదుటివారి హక్కులకు భంగం కలిగించే పని ఎవరూ చేయరాదన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూనివర్సిటీ అధ్యాపకులు సుజాత, టంకాల బాలకృష్ణ, న్యాయవాది గేదెల ఇందిరా ప్రసాద్, లా విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

గుజరాతీపేట: రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీరాజ్ ఇంజనీర్లు చేపడుతున్న దశలవారీ ఉద్యమంలో భాగంగా శుక్రవారం ఐదో రోజున నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఎస్‌డీఎఫ్, ఇతర పనులకు ఈ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో చేపట్టిన పనుల్లో నాణ్యత లేదని చెబుతూ, విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్‌ను ఆశ్రయించి పీఆర్ ఇంజనీర్లను బలిగొనడం సబబు కాదన్నారు. పీఆర్ జేఏసీ కార్యదర్శి కేసీహెచ్ మహంతి, నాయకులు ఎస్‌వీఏ పోలినాయుడు, తదితరులు ఉన్నారు.

లక్ష్యసాధనలో యువత పాత్ర కీలకం

ఎచ్చెర్ల: లక్ష్యసాధనలో యువత పాత్ర కీలకమని, ఆ దిశగా ముందడుగు వేయాలని బీఆర్ అంబేడ్కర్ వర్సిటీ వీసీ కేఆర్ రజని అన్నారు. శుక్రవారం వర్సిటీ సెమినార్ హాల్‌లో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో యువ సంవాద్ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. యువసంవాద్ పోటీల్లో విజేతలకు అభినందించారు. రిజిస్ట్రార్ బి.అడ్డయ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎం.అనురాధ, ఎచ్చెర్ల సర్పంచ్ టి.లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ ఎస్.ఉదయ్ కుమార్, పీవోలు బి.ప్రకాష్‌బాబు, డి.తాతారావు, ఎం.రాంజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ గ్రామాల్లో బీజేపీ ప్రజాపోరు

ఎచ్చెర్ల: ఎస్ఎం పురం, కేశవరావుపేట, చిలకపాలెం, అల్లినగరం గ్రామాల్లో బీజేపీ ప్రజాపోరు యాత్రను శుక్రవారం నిర్వహించింది. కార్యక్రమంలో అసెంబ్లీ కో-కన్వీనర్ సంపతిరావు నాగేశ్వరరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు తమ్మినేని గోవిందరావు, పార్టీ మండల అధ్యక్షుడు పి.శంకరరావు, నాయకులు వావిలపల్లి చంద్రరావు, పొందూరు సింహాచలం, తమ్మినేని చిన్నవాడు, పుట్ట సూర్యారావు, బాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

పొందూరు: తాడివలస జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 22 మంది పేద విద్యార్థులకు గ్లోబల్ ఫ్యామిలీ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో సైకిళ్లు అందించారు. తాడివలస విద్యార్థుల ఫౌండేషన్ ప్రతినిధి రెల్ల శ్రీనివాస రావు ద్వారా అమెరికాకు చెందిన ప్రముఖ మోటివేటర్ డేవిడ్‌కోల్ రూ.1.30 లక్షలతో వీటిని సమకూర్చారు. వీటిని శుక్రవారం సర్పంచ్ మణెమ్మ, హెచ్ఎం బి.కంఠయ్య అందించారు.

రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోవాలి

రణస్థలం: దుకాణాలు, సంస్థల చట్ట ప్రకారం కార్మిక శాఖ పరిధిలో ఈ నెల 29వ తేదీలోగా రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని సహాయ కార్మికాధికారి ఆర్వీ శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం రణస్థలం వచ్చిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. శ్రీకాకుళం, ఎచ్చెర్ల, రణస్థలం, లావేరు మండలాల పరిధిలోని మీ సేవ కేంద్రాలు, సీఎస్‌సీ సెంటర్లు, గ్రామ వార్డు సచివాలయాల ద్వారా విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

నేడు పౌర్ణమి హారతులు

సరుబుజ్జిలి: మాఘ పౌర్ణమి సందర్భంగా శనివారం రాత్రి మండలంలోని వివిధ గ్రామాల్లోని రామమందిరాల్లో పౌర్ణమి హారతులు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విశ్వహిందూ పరిషత్ తెలిపింది. ఈ మేరకు వీహెచ్‌పీ ప్రఖండ అధ్యక్షుడు చింతాడ వరహాకృష్ణ, మండల సమన్వయ కర్తలు బెండి లక్ష్మీనారాయణ, బగ్గు అప్పలరాజులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయోధ్య రామ మందిరం ప్రారంభమై నెల రోజులు పూర్తయిన సందరంగా ఈ కార్య క్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

రేపు ఆలయ వార్షికోత్సవం

ఎచ్చెర్ల: లింగాలపేట పరిధి శ్రీసాయినగర్‌లో కొలువైన షిర్డీసాయి బాబా ఆలయ సన్నిధిలో అష్టమ వార్షికోత్సవ వేడుకలను ఈ నెల 25న నిర్వహించనున్నట్టు ఆలయ ధర్మకర్త సనపల బాలకృష్ణ తెలియజేశారు. అందుకుగాను లింగాలపేట, పోలీస్ క్వార్టర్స్, తదితర పరిసర ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కబడ్డీ విజేత శ్రీకాకుళం

శ్రీకాకుళం స్పోర్ట్స్: గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో గత రెండు రోజుల నుంచి జరుగుతున్న రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాలికల కబడ్డీ పోటీల్లో విజేగా శ్రీకాకుళం అమ్మాయిలు కైవసం చేసుకున్నారు. దీనితోపాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం. ఇటీవల కబడ్డీ జట్టు అన్ని విభాగాల్లో రాణిస్తూ వరుస విజయాలతో ముందుకు సాగుతున్న కబడ్డీ క్రీడాకారులు మరోసారి ప్రతిభ చూపడం గమనార్హం. గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా కబడ్డీ సంఘం చైర్మన్ సీదిరి అప్పలరాజు, అధ్యక్షుడు ధర్మాన రామలింగం నాయుడు, కార్యదర్శి సాధు శ్రీనివాసరావు, జిల్లా పీఈటీ సంఘం అధ్యక్షుడు ఎంవీ రమణ, కార్యదర్శి ఎం.సాంబమూర్తి, ప్రత్యేక సలహాదారుడు పి.సుందరరావు తదితరులు అభినందించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఆమదాలవలస: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శుక్రవారం ఆమదాలవలసలో జీవ నియంత్రణ ప్రయోగశాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతిష్ఠాత్మక జీవ నియంత్రణ ప్రయోగశాలలో ఇది మూడోదన్నారు. విత్తనాలు, పురుగు మందులు వంటి నకిలీలు తెలుసుకొనేందుకు ఈ ల్యాబ్‌లు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో యువత నాయకులు తమ్మినేని చిరంజీవినాగ్, కళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణరావు, నాలుగు మండలాలు, మున్సిపాలిటీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

● **పొందూరు:** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్హులను గుర్తించడం జరుగుతోందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. లోలుగు గ్రామంలో సర్పంచ్ ధనలక్ష్మి, జడ్పీటీసీ కాంతారావు ఆధ్వర్యంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అధికారులు నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఇచ్ఛాపురం: పురపాలక సంఘ పరిధిలో గల పలు వీధుల్లో శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఆ శాఖ ఏఈ గోవిందరావు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ మరమ్మతులు నిమిత్తం 11కేవీ ఫీడర్ పరిధిలో గల కార్జీవీధి, హాస్పటర్ రోడ్డు, రథంవీధి, మంగళవారంపేట వీధుల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

గుజరాతీపేట: 2023-24 విద్యా సంవత్సరానికిగాను, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న అనాథ, హెచ్ఐవీ బాధితులు, విభిన్న ప్రతిభావంతులైన అన్ని వర్గాల పిల్లలకు సమీప ప్రాంతాల్లో గల ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త ఆర్.జయప్రకాష్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ దరఖాస్తులు మార్చి 5 నుంచి 25వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని వెబ్‌సైట్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చునన్నారు. ఇతర వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 18004258599కు సంప్రదించవచ్చునన్నారు.

రోటరీ ఆవిర్భావ దినోత్సవం

సోంపేట: రోటరీ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొర్లాంలోని దేవాలయాలకు లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు. బారువ గోశాలకు పది బస్తాల బియ్యం అందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు, కార్యదర్శి పీవీ కృష్ణారావు, నగిరి బెనర్జీ, కె.రవికుమార్ రోటరీ ప్రతనిధులు ఉన్నారు.

కేశవదాసుపురం యువకుడికి ఐదు కొలువులు


షన్ముఖరావు

పొందూరు: ప్రభుత్వ ఉద్యోగం ప్రతీ యువకుడి కల. కనీసం ఒక్క ప్రభుత్వ ఉద్యోగమైనా సాధించాలని ఎంతో కష్టపడతారు. అయితే మండలంలోని కేశవదాసుపురం గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు డొకర షన్ముఖరావు ఐదు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై యువతకు ఆదర్శంగా నిలిచాడు. తల్లిదండ్రులు డొకర నూకరాజు, లక్ష్మి రైతుకూలీలు. కూలి పనులు చేస్తూ కుమారుడిని చదివించారు. కష్టపడి చదివి షన్ముఖరావు సీఐఎస్ఎఫ్ ఫైర్‌మెన్, సీఏపీఎఫ్ కానిస్టేబుల్, బీఎస్ఎఫ్ ట్రేడ్స్‌మెన్, సీఆర్‌పీఎఫ్ ట్రేడ్‌మెన్, ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. కుమారుడు ఒకేసారి ఐదు ప్రభుత్వఉద్యోగాలకు ఎంపిక కావడంతో తల్లిదండ్రులు, మాజీ సర్పంచ్ గాడు నారాయణరావు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

యోగాతో ఆరోగ్యం

గుజరాతీపేట: విద్యార్థులు ప్రతి రోజు ఒక అరగంట సమయం యోగా, ఆర్ట్ ఆఫ్ లివింగ్ చేయడానికి సమయం కేటాయించాలని ప్రిన్సిపాల్ ఎం.కృష్ణవేణి తెలిపారు. స్థానిక ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పరీక్ష సమయాల్లో కొంత సమయం యోగాకు కేటాయిస్తే వారి జ్ఞాపకశక్తికి ఉపకరిస్తోందన్నారు. పర్యాటక అధికారి నారాయణరావు మాట్లాడుతూ ప్రతి యువ టూరిజం క్లబ్‌ల్లో మొక్కలు నాటడం, యోగా కార క్రమాలు నిర్వహించడం వలన వారిలో నైపుణ్యత మరింత పదును పెట్టేవారవుతారన్నారు.